క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వెంగళరాయపురం కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ రాజ్యలక్ష్మి

బలిజిపేట: తహసీల్దార్ రాజ్యలక్ష్మి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. కొత్తగా విధులు చేపట్టిన ఆమె పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల వద్ద బోర్డులు, విద్యుత్, తాగునీరు, లైటింగ్ సదుపాయం ఉండాలన్నారు. ముఖ్యంగా ర్యాంప్‌లు, మరుగుదొడ్ల సదుపాయాలు ఉండాలన్నారు. కొన్ని కేంద్రాల వద్ద చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రబీ పనుల్లో రైతులు నిమగ్నం

సీతానగరం: మండలంలో నీటి వనరులున్న గ్రామాల రైతులు రబీ వరి సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. బోరులున్న లక్ష్మీపురం, బుడ్డిపేట, తామరఖండి, బల్లకృష్ణాపురం, కొత్తవలస, పెదంకలాం, వెంకటాపురం, బూర్జ గ్రామాల రైతులు రబీ వరి సాగు చేసేందుకు అవసరమైన నారుమళ్లను శుద్ధి చేసి వరినారు పోయడంలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే అపరాల పనుల్లో ఉన్న వారంతా రబీ వరి సాగు చేయడంలో కూడా నిమగ్నమయ్యారు. ఇంతవరకూ మినప, పెసర చేలున్న మళ్లల్లో రబీ వరి నాట్లు వేయడానికి సిద్ధం చేస్తున్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న కృష్ణమూర్తి

కొమరాడ: మండలంలోని కూనేరు, కొండకూనేరు, తుమ్మలవలస, రామభద్రాపురం గ్రామాలకు చెందిన 45 మంది వృద్ధులకు పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కొమిరి కృష్ణమూర్తి మంగళవారం దుప్పట్లు, స్టీల్ గ్లాస్‌లను పంపిణీ చేశారు. భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజిని నాయుడు జయంతి సందర్భంగా వాటిని పంపిణీ చేసినట్లు చెప్పారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



తాగునీటి బోరు తవ్విస్తున్న సర్పంచ్ గౌరీశంకర్

కురుపాం: మొండెంఖల్ పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇంటికుప్పల గౌరీశంకర్ తెలిపారు. పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్, తాబేలువలస గ్రామాల్లో మంగళవారం పంచాయతీ నిధులతో తాగునీటి బోర్లను తవ్వించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరవలస గణపతి, వార్డు మెంబర్ హెచ్.కుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే లైఫ్ సర్టిఫికెట్లు



పెన్షనర్ ఇంటి వద్దకు వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ అందజేస్తున్న ట్రెజరీ అధికారి జగదీష్

గుమ్మలక్ష్మీపురం: మండల పరిధిలోని విశ్రాంత ఉద్యోగులకు కురుపాం ట్రెజరీ అధికారి జగదీష్ మంగళవారం లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారు. గుమ్మలక్ష్మీపురం పెన్షనర్ల సంఘం చొరవతో వృద్ధాప్యం, అనారోగ్యం కారణంగా కదలలేక మంచానికే పరిమితమైన పెన్షనర్ల ఇంటికి వెళ్లి సర్టిఫికెట్లను అందజేశారు. తమ ఇబ్బందులు గుర్తించి ఇంటి వద్దకే వచ్చి లైఫ్ సర్టిఫికెట్లు అందించిన జగదీష్‌కు పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు గుడ్ల హరిప్రసాద్, నాయకులు బాబ్జిప్రసాద్, చిన్నారావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలు సక్రమంగా రూపొందించాలి

పాలకొండ: ఓటర్ల జాబితాలు సక్రమంగా తయారు చేయాలని తహసీల్దార్ వరహాలు అన్నారు. మండలంలోని బీఎల్‌ఓలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. తుది జాబితాలను ఇప్పటికే తయారు చేశామని, అందులో మార్పులు ఉంటే విధిగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

సంక్షేమం.. అభివృద్ధి...

- కేరాఫ్ నూకలవాడ
- ప్రజల ఖాతాల్లోకి నేరుగా సంక్షేమ లబ్ధి
- సచివాలయ పరిధిలో రూ.కోట్లతో అభివృద్ధి పనులు

బలిజిపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో నూకలవాడ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతోంది. గ్రామంలో రూ.కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం జరిగింది. సచివాలయం, వెల్‌నెస్ కేంద్రం, నాడు – నేడులో పాఠశాల భవనాలు, పక్కా గృహాల నిర్మాణాలు జరిగాయి. సంక్షేమ ఫలాలైతే గ్రామంలో ప్రతి ఒక్కరికి అందాయనే చెప్పాలి.

అభివృద్ధి పనులు

సచివాలయం పరిధిలో రూ.2.88కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించారు. రూ.25 లక్షలతో టైప్ 2 సచివాలయం భవనం, రూ.21.50లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.1.96 కోట్లతో గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు, రూ.15లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలు, గడప గడప నిధులు రూ.20లక్షలతో వీధి కాలువలు, రూ.10లక్షలతో ఇతర అభివృద్ధి పనులు జరిగాయి.

నాన్ డీబీటీ పథకం కింద లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు

ఇళ్ల స్థలాలు 119మందికి రూ.92,74,000, విద్యాకానుక కిట్లు 152మందికి రూ.10,79,000, ట్యాబ్‌లు 18మందికి రూ.2,37,900, జగనన్న గోరుముద్ద 142మందికి రూ.14,06,000, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద 102మందికి రూ.19,10,000, జగనన్న తోడు రుణాలు 18మందికి రూ.2,37,000ల లబ్ధి పొందారు.



నూకలవాడ గ్రామ సచివాలయం

గ్రామం వివరాలు

గ్రామ జనాబా : 2,400
రేషన్‌కార్డులు : 681

ఇదికదా.. అభివృద్ధి

వివిధ పథకాల రూపంలో ప్రజలకు చేకూరిన లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి
అమ్మ ఒడి	218	రూ.99.88లక్షలు
జగనన్న విద్యాదీవెన	169	రూ.30.34లక్షలు
జగనన్న వసతి దీవెన	127	రూ.21.25లక్షలు
రైతు భరోసా	386	రూ.163.76లక్షలు
సున్నా వడ్డీ (పంట రుణాలపై)	49	రూ.98వేలు
వైఎస్సార్ పెన్షన్‌కానుక	424	రూ.4,24,74,000
వైఎస్సార్ చేయూత	209	రూ.96,37,000
వైఎస్సార్ ఆసరా	334	రూ.90,95,000
డ్వాక్రా సున్నా వడీ	501	రూ.6,95,000
ఇళ్లు	117	రూ.65,88,000
వాహనమిత్ర	15	రూ. 5,10,000
వైఎస్సార్ బీమా	06	రూ.10,00,000
ఈబీసీ నేస్తం	01	రూ.15,000

గ్రామ స్వరాజ్యం



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలలో ప్రజలకు అర్హతే ప్రామాణికంగా పథకాలు అందడం గొప్ప విషయం. గ్రామంలో ప్రతీ ఇంటికి సంక్షేమం అందిందనే చెప్పాలి. సంక్షేమాన్ని అందుకున్నవారు జగన్‌మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలి. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో గ్రామాలకు స్వరాజ్యం వచ్చినట్టే. ఇదే గ్రామ స్వరాజ్యం.

– ఝాన్సీ, సర్పంచ్, నూకలవాడ

పేదల ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. పేదవారిని కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. కరోనా సమయంలో నిరుపేద కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉండి వారిని ఆదుకున్న ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు.

– పెంటయ్య, లబ్ధిదారు, నూకలవాడ



నాడు - నేడులో నిర్మించిన పాఠశాల భవనాలు



నూకలవాడకు కొత్తగా నిర్మించిన రహదారి



వెలెనెస్ సెంటర్



గ్రామంలో వేసిన రోడ్డు

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



మాట్లాడుతున్న మండల ఏఓ అవినాష్

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న మట్టి నమూనాలు, భూసార పరీక్షలను రైతులు విధిగా చేయించుకొని తక్కువ ఖర్చుతో అధికాదాయాన్నిచ్చే విధంగా భూముల్లో పోషకాలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ ఎస్.అవినాష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు ఎం.బాబ్జీ అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం మంగళవారం జరిగింది. ఈ మేరకు ఏఓ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకత వివరించారు. అన్ని గ్రామాల్లో ఆర్బీకేల పరిధిలో ఉన్న గ్రామాల్లో 60 మట్టి నమూనాలను సేకరించడం జరుగుతుందన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు బి.శ్రీరాములునాయుడు, జి.శంకరరావు, బక్కుపేట మాజీ సర్పంచ్ బి.సూర్యనారాయణ, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ ఎంఎల్ఎస్ ప్రసాద్, పాల్గొన్నారు. వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి కుళాయి పైప్‌ల పరిశీలన



సీతానగరంలో పైప్‌లను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్

సీతానగరం: మండలంలోని మూడు గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పథకం నిధులతో ఇంటింటి కుళాయి పనులు ప్రారంభించడానికి పైప్‌లు వచ్చాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.పవన్‌కుమార్ తెలియజేశారు. మండలానికి వచ్చిన పైప్‌లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అప్పయ్యపేట, చినబోగిలి గ్రామాల్లో పూర్తి స్థాయిలో పనులు నిర్వహించి ఇంటింటి కుళాయిల పథకం ద్వారా ప్రజలకు తాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. బుడ్డిపేట గ్రామానికి నిధులు విడుదల కావడం టెండర్ పనులు పూర్తి కావడంతో రెండు రోజుల్లో పనులు ప్రారంభించడానికి నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. మరిపివలసలో ఇంటింటి కుళాయిలు నిర్మాణం పనులు పూర్తి కావచ్చినట్టు తెలిపారు. ఇప్పటికే ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హనుమంతరావు మండలంలోని గ్రామాల్లో పూర్తయిన ఇంటింటి కుళాయిల పనులను, అండర్ గ్రౌండ్‌లో వేసిన పైప్‌ల నాణ్యతను పరిశీలించారన్నారు. కోట సీతారాంపురంలో నిర్వహించిన ఇంటింటి కుళాయిల పనులు లీకులున్నాయని ప్రజలు చెప్పడంతో లీకులు నివారణకు చర్యలు తీసుకుంటామని ఏఈ పవన్‌కుమార్ తెలిపారు.

అర్హులందరికీ ఉపాధి పనులు



వేతనదారులతో మాట్లాడుతున్న ఏపీఓ భాను

సీతానగరం: మండలంలోని ఉపాధి హామీ పథకం ద్వారా జాబు కార్డులున్న వారందరికీ పనులు కల్పించడం జరుగుతుందని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ భాను తెలిపారు. చినబోగిలి, కాశీపేట, తామరఖండి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను, మేట్‌లు వేస్తున్న మస్తరును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ సభల్లో ఆమోదించిన సామాజికపరమైన గోర్జలు, చెరువు గట్లు అభివృద్ధి పనులు, మెటల్ రోడ్లు వైండింగ్ పనులు చేస్తున్నట్టు తెలిపారు. జాబ్ కార్డులున్న వేతనదారులందరికీ ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు, పోడు భూముల్లో నాటిన మొక్కలు సంరక్షణకు వేతనదారులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వేతనదారులందరూ సమయపాలన పాటించినపుడే వేతనం గిట్టుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ సహాయకులు, మేట్‌లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శోభారాణి

పార్వతీపురం టౌన్: మండల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపీపీ మజ్జి శోభారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మజ్జి శోభారాణి ఆధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖల వారీగా అభివృద్ధి పనులపై సభ్యులతో చర్చించారు. మండలానికి సంబంధించి అభివృద్ధి పనులపై అజెండాను ఎంపీడీఓ ఆకీబ్ జావేద్ వినిపించారు. అనంతరం సభ్యుల ఆమోదంతో అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానం చేశారు. మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు సిద్ధా జగన్నాథం, బంకురు రవికుమార్, ఏఎంసీ చైర్మన్ మరడాన భాగ్యశ్రీ, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకమే..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- బూత్ స్థాయిలో అలసత్వం వద్దు
- ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్క ఓటూ కీలకమేనని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పార్వతీపురం పట్టణం 17వ బూత్ పరిధిలో గల వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు అందరితో మంగళవారం బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు మనందరికీ చాలా కీలకం కానుందని ఈ ఐదేళ్ల సుపరిపాలన, సీఎం వైఎస్ జగన్ అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలు ప్రతీ ఒక్కరికీ చేరడం జరిగిందన్నారు. ఇదే విధంగా భవిష్యత్‌లో కూడా కొనసాగాలి అంటే మళ్లీ మన జగనన్న ప్రభుత్వం వచ్చి తీరాలన్నారు. అందుకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరుతూ వచ్చే ఎన్నికలలో ప్రతీ ఒక్క ఓటు కూడా కీలకం కానుంది కనుక మనం అలసత్వంగా ఉండకూడదన్నారు. ప్రతీ ఒక్క పోలింగ్ బూత్ స్థాయిలో కూడా మన వారు అందరూ కూడా ప్రజలతో మమేకమై పార్టీతో అనుసంధానం చేస్తూ వైఎస్ జగన్‌కి మద్దతుగా నిలిచేలా చూడాలన్నారు. అందుకు మీరంతా కూడా నిరంతరంగా గ్రామాలలో ప్రజలతో మమేకమై ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక వార్డు కౌన్సిలర్ సభ్యులు మంత్రి ఉమామహేశ్వరి, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనల్లో ఇద్దరి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురంటౌన్: జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం ఇద్దరు మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయం గమనించి కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మండలంలోనే తేలునాయుడువలస గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పుల్లేరు రాజు డీడీటీ పొడర్‌ను తాగి ఆత్మహత్యాయత్నానికి పాలప్డాడు. కొంత సమయం తరువాత జీవించాలనే కోరికతో వాళ్ల నాన్నకు ఫోన్‌చేసి డీడీటీ తాగానని తెలిపాడు. దీంతో ప్రథమ చికిత్సకోసం డోకిశీల పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం జిల్లా ఆస్పత్రికి 108 ద్వారా తీసుకువచ్చారు.

మరో సంఘటనలో జియ్యమ్మవలస మండలంలోని చినతోలుమండగూడ గ్రామానికి చెందిన బిడ్డిక నిర్మల పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త మల్లేశు తరచూ కొడుతూ, తిడుతూ వేధిస్తున్నాడని మనస్తాపం చెంది పురుగు మందు తాగింది. ఈ విషయాన్ని భర్త గమనించి చికిత్స కోసం రామభద్రపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. అక్కడినుంచి జిల్లా ఆస్పత్రికి 108 అంబులెన్స్ ద్వారా తీసుకురాగా చికిత్స పొందుతోంది.

గ్రామ సచివాలయాలతో ప్రజలకు సుపరిపాలన



చప్పబుచ్చమ్మపేట సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

మక్కువ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు సుపరిపాలన అందుతోందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలో సరాయివలస, చప్పబుచ్చమ్మపేట, పనసభద్ర గ్రామాల్లో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు, భూ సమస్యల పరిష్కారం కోసం, ఎరువులు, విత్తనాల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, పనులు మానుకొని వ్యయ ప్రయాసలకోర్చి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదని అన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల వద్దకు ప్రభుత్వ పాలనను చేరువ చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపించడంతో టీడీపీ, జనసేన నాయకులు మాయ మాటలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.దేవకుమార్, సర్పంచ్‌లు బొత్స జయలక్ష్మి, తెర్లి మోహిని, శంబంగి హరికృష్ణ, సీదరపు గంగమ్మ, ఎంపీపీ మర్రిపారమ్మ, జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో నేరాల నివారణకు చర్యలు

పార్వతీపురం టౌన్: బ్యాంకుల్లో నేరాల నివారణకు చర్యలు చేపడుతున్నట్టు సీసీఎస్ సీఐలు ఎం.అప్పారావు, సుధాకర్ అన్నారు. పార్వతీపురం టౌన్ పోలీసుస్టేషన్ ఆవరణలో అన్ని బ్యాంకు శాఖల బ్రాంచ్ మేనేజర్లతో సీసీఎస్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో, చుట్టుప్రక్కల ఎక్కువ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీ ఎస్ ఎస్ఐలు రమణరావు, రమణా రెడ్డి, పీపీపీ టౌన్ లాఅండ్‌ఆర్డర్ ఎస్ఐ రవీంద్రరాజు తదితరులున్నారు.

కొండవాడలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'



వైద్య సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బంది

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని కొండవాడ గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన రోగులకు తాడికొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.బుద్దేశ్వరరావు, భద్రగిరి సీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్, తదితరులు వైద్య సేవలందించారు. ఎంపీడీఓ జి.జగదీష్ కుమార్ వైద్య సేవలను పర్యవేక్షించారు. ప్రజలకు ఇంటి వద్దే మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉనికి కోసం టీడీపీ అసత్య ప్రచారాలు

సాలూరు రూరల్:

టీడీపీ నాయకులు వారి ఉనికిని చాటుకునేందుకు పాట్లుపడుతున్నారని, అందులో భాగంగానే గ్రామంలో లేని కుటుంబాలను కలుపుకొని పార్టీలో చేరిపోతున్నట్లు, పార్టీ కండువాలు కప్పి ప్రచారం చేసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీను అన్నారు. కొట్టుపరువు పంచాయతీ బూర్జు గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. 67 కుటుంబాలు ఉన్న బూర్జు గ్రామంలో 100 కుటుంబాలు టీడీపీ నాయకురాలు జి.సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో చేరినట్లు ప్రకటించుకోవడాన్ని తప్పుపట్టారు. ఈ ప్రచారంతో టీడీపీ పార్టీ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుతం కందులపదం బ్రిడ్జి నిర్మాణం, బీటీ రహదారి నిర్మాణాలు డిప్యూటీ సీఎం రాజన్నదొర ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.నర్సింహులు, మాజీ సర్పంచ్ రాగాల రాజుకుమార్, మావుడి సర్పంచ్ పీడిక సుదర్శన్‌రావు తదితరులున్నారు.